నేటి దినపత్రిక
సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
సోమవారం | 30 డిసెంబర్ 2024 | పేజీలు 8

# వ్యక్తి దారుణ హత్య

**నెల్లూరు రైల్వేస్టేషన్ సమీపంలో ఘటన**



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని సంతపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తిని హత్య చేశారు. ఈ ఘటన ఆదివారం తెల్లవారుజామున నెల్లూరు రైల్వేస్టేషన్ సమీపంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. రైల్వే స్టేషన్ సమీపంలో ఓ వ్యక్తిని గుర్తు తెలియని దుండగులు దారుణంగా హత్య చేశారు. నిద్రిస్తున్న సమయంలో రోకలిబండతో తల మీద బాది హత్య చేశారు. మృతుడు బుట్టలు అమ్మే చిరువ్యాపారిగా పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై సంతపేట పోలీసులు వివరాలు సేకరించారు. అనంతరం మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మద్ది శ్రీనివాసరావు తెలిపారు.





సూర్య సింహావలోకనం 2024

# నే'తల'రాతలు మార్చిన 2024





- జిల్లాలో టీడీపీ ప్రభంజనం
- 40 ఏళ్ల అనంతరం ఆత్మకూరులో పసుపుజెండా రెపరెపలు
- అధికారదర్పం పొందిన బీజేపీ, జనసేన
- సత్తాచాటిన 'ఆనం'
- వైసీపీకి శృంగభంగం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :**

*2024*వ సంవత్సరం జిల్లాలో వైసీపీ తుడిచిపెట్టుకొనిపోయి తెలుగుదేశం ప్రభంజనం సృష్టించగా, ఆత్మకూరు నియోజకవర్గంలో నాలుగ దశాబ్దాల అనంతరం తెలుగుదేశం జెండా రెపరెపలాడింది. ఈ సంవత్సరం నేతల తలరాతలు మార్చివేసింది. వైసీపీకి శృంగభంగమైంది. కూటమి విజయంతో ఆత్మకూరులో కూడా బీజేపీ, జనసేనలు అధికారదర్పం పొందాయి. రాజకీయంగా అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఆత్మకూరును మరో పులివెందులగా వైసీపీ వారు చెబుతుండగా ఇక్కడ మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కూటమి తరపున తెలుగుదేశం అభ్యర్థిగా రంగంలోకి దిగి విజయం సాధించడంతో పాటు రాష్ట్ర మంత్రివర్గంలో కూడా చోటు సాధించుకున్నారు. 10 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన మేకపాటి కుటుంబంను ప్రజలు తిరస్కరించారు. ఎన్నికల పర్వం ప్రారంభమైన నాటి నుండి ఆత్మకూరులో వైసీపీ అభ్యర్థి విజయం సాధిస్తారని ఆపార్టీవర్గాలు అత్యంత ధీమాగా ఉండగా సీనియర్ నేత, గతంలో ఇక్కడ ఎమ్మెల్యేగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖ మంత్రిగా, ఆత్మకూరులో అనూహ్యప్రగతిని పరుగులు తీయించి అభివృద్ధి ప్రదాతగా పేరుగాంచిన ఆనం రామనారాయణరెడ్డి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేయడంతో వైసీపీ నుండి అనేక మంది ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు జోరుగా తెలుగుదేశంలో చేరారు. దాంతోపాటు ఆనం వ్యక్తిగత ఇమేజ్ పని చేసి ప్రత్యర్థిని డ్యామేజి జరిగింది. నాలుగు దశాబ్దాల అనంతరం ఆత్మకూరులో పసుపుజెండా విజయకేతనం ఎగురవేసి రెపరెపలాడింది. అటు -మిగతా 2లో

# 'మన్ కీ బాత్'లో

## ప్రధాని నరేంద్ర మోడీ

7లో..

**తెలుగు సినీ దిగ్గజం**
**అక్కినేని నాగేశ్వరరావు పేరు ప్రస్తావన**



సోమశేఖరపురంలోని బీజేపీ కార్యకర్త ఇంట్లో 117వ ఎపిసోడ్ 'మన్‌కీ బాత్' నిర్వహించారు. బీజేపీ జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్.. ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం మన్‌కీ బాత్‌లో ప్రసంగించిన విషయాలను తెలిపారు. భారతీయ చలన చిత్ర రంగానికి అక్కినేని చేసిన సేవలను గుర్తు చేసి ఆయనకు మోడీ ఘనంగా నివాళి అర్పించారన్నారు.

# బెల్టు

- గ్రామాల్లో బెల్టు షాపుల జోరు.. ఏరులై పారుతున్న మద్యం
- బాటిల్‌కు రూ.20 అదనంగా వసూలు చేస్తున్న మద్యంషాపు నిర్వాహకులు
- వైసీపీ కోవర్టుల కనుసైగల్లో బెల్టు దందా !
- మాముళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ



న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలుపుతూ... గ్రామాలకు మద్యం తరలింపు

# తీసేదెవరు ?






జలదంకి మండలంలోని అన్ని గ్రామాలలో బెల్టు షాపుల దందా సేల్స్‌మేన్లుగా పని చేస్తున్న వైసీపీ కోవర్టుల కనుసైగల్లో జోరుగా సాగుతుంది. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ గ్రామాలకు మద్యం తరలింపుతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ.. భారీ ఎత్తున బెల్ట్ షాపులకు మద్యాన్ని తరలిస్తున్నారు. పచ్చని పల్లెటూర్లు రాత్రింబవళ్లు మద్యం మత్తులో జోగుతున్నాయి.

వివరాల్లోకి వెళితే..

# బెల్టు తీసేదెవరు..?



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండలంలో వైన్ షాపు యజమానులు నిబంధనలకు విరుద్ధంగా ఎమ్మార్పీ ధర కంటే బాటి ల్‌కు రూ.20 వసూలు చేస్తూ బెల్టు షాపుల దందా కొనసాగిస్తున్నారు. పచ్చ ని పల్లెటూరులో మద్యం ఏరులై పారుతున్నా.. అటువైపు కన్నెత్తి చూడకుండా ఎక్సైజ్ అధికా రులు వ్యవహరిస్తున్నారని పల్లె ప్రజలు అంటున్నా రు. తాగేందుకు గుక్కె డు మంచినీరు లేని పల్లెలు ఉన్నా యి కానీ, మండలంలో మద్యం దొరకని పల్లెలు మాత్రం ఒక్కటి లేదు. పల్లెల్లో బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతుంది. గ్రామాల్లో పుట్టగొడుగుల్లా బెల్టుషాపు దుకాణాలు వెలుస్తు న్నాయి. నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు ఏర్పాటు చేసి బాటిల్‌పై రూ.50 అధిక ధరలకు విక్రయిస్తున్నారు. మద్యం తాగి చాలా మంది ఇళ్ల మధ్యలో గొడవలు పడుతూ అర్ధరాత్రి వరకు నానా రభసలు చేస్తున్నారని పల్లె ప్రజలు ఆరోపి స్తున్నారు. ప్రతి గ్రామంలో బెల్టు షాపుల కారణంగా మద్యం ఏరులై పారుతుంది.



**సేల్స్‌మేన్ల కనుసైగల్లో బెల్టు షాపులు :**

జలదంకి మండలంలో మద్యం దుకాణాల్లో సేల్స్‌మేన్లుగా విధులు నిర్వహిస్తున్న వారంతా జగన్ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన మద్యం దుకాణాల్లో పని చేసిన వైసీపీ కోవర్టులు కావడంతో వారి కనుసైగల్లో యదేచ్ఛగా బెల్టుషాపుల దందా కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా జలదంకి గ్రామంలోని షాపు నెంబర్ 54లో సేల్స్‌మేన్‌గా పని చేస్తున్న జలదంకి గ్రామానికి చెందిన వ్యక్తి షాపులో పాత పరిచయాల వైసీపీ కోవర్టులతో యజమానులకు తెలియకుండా క్వాటర్ బాటిల్‌పై రూ.10 అదనంగా వసూలు చేస్తూ.. యజమానులకు సంబంధం లేకుండా జలదంకి గ్రామంలో 5 బెల్టుషాపులు అతని కనుసైగల్లో నడుస్తున్నాయి. పార్టీలతో సంబంధం లేదు, మాకు డబ్బే ముఖ్యమనట్లుగా షాపు యజమానులు కూడా వివరిస్తున్నారు. వైసీపీ కోవర్ట్ అయిన జలదంకి వాసి రహస్య బెల్టు షాపుల దందాల అంతర్యమేమిటో అర్థం కాని పరిస్థితి.

**పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు**

మండలంలో మద్యం అమ్మకా లు సిండికేట్‌గా మారటంతో బెల్టుషాపులు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు లాభాలే ధ్యేయంగా.. గ్రామీణ ప్రాంతాలలో బెల్టు



షాపులు ఏర్పాటు చేసి మద్యం విక్రయిస్తు న్నారు. ప్రతి గ్రామంలో విచ్చలవిడిగా దర్జాగా మద్యం విక్రయిస్తున్నా.. సంబంధిత ఎక్సైజ్ అధికారులు మాత్రం మామూళ్ల మత్తులో ఉండి పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి.

**షాపుల్లో పని చేస్తున్న వైసీపీ కోవర్టులను తొలగించాలి**

జగనన్న ప్రభుత్వంలో ప్రభుత్వ మద్యం దుకాణాల్లో ఐదు సంవత్సరాలు సేల్స్‌మేన్లుగా, సూపర్ వైజర్లుగా పని చేసిన వారే ఇప్పటి మద్యం దుకాణాల్లో సేల్స్‌మే న్లుగా కొనసాగు తున్న కారణంగా మండలం లో షాపు యజమానులు బెల్టు షాపుల నిర్వహణ దారుల వద్ద బాటిల్‌కు రూ.20 అదనంగా వసూలు చేస్తుండగా, యజమానులకు సంబంధం లేకుండా యజమానులు లేని సమయంలో సేల్స్‌మేన్‌లు బాటిల్‌కు రూ.10 మాత్రమే వసూలు చేస్తూ.. అదనపు బెల్టుదందాలు కొనసాగిస్తు న్నారని ఆరోపిస్తున్నారు.

వెంటనే ఈ వైసీపీ కోవర్టులను సేల్స్‌మేన్లుగా తొలగిస్తే కొంత వరకైనా బెల్టుషాపులు కట్టడి చేయవచ్చని పల్లె ప్రజలు అంటున్నారు.



# నే'తల' రాతలు మార్చిన 2024

*(మొదటి పేజీ తరువాయి)*

వైసీపీకి, ఇటు తెలుగుదేశంకు 2024 సంవత్సరం మరుపురానిదిగా నిలి చింది. ఆత్మకూరు నియోజకవర్గంలో రాజ కీయ పరిణామాలను పూర్తిగా మార్చివేసిన సంవత్సరంగా నిలిచింది. ఆత్మకూరు నియోజకవర్గంలో ఇప్పటి వరకు 18 దఫాలు సార్వత్రిక ఎన్నికలు జరుగగా 9 దఫాలు కాంగ్రెస్, 3 దఫాలు ఇండిపెండె ట్లు, 3 దఫాలు తెలుగుదేశం, 3 దఫా (ఉప ఎన్నికతో సహా) వైసీపీ అభ్యర్థులు గెలుపొందారు. ఇక్కడ 1983లో తెలుగు దేశం అభ్యర్థి, ప్రస్తుత రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తండ్రి ఆనం వెంకటరెడ్డి విజయం సాధిం చారు. 1994లో తెలుగుదేశం అభ్యర్థి కొమ్మి లక్ష్మయ్యనాయుడు విజయం సాధిం చారు. ఈ సంవత్సరంలో జరిగిన ఎన్ని కల్లో తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామ నారాయణరెడ్డి విజయం సాధించారు. ఆయన 2009లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఇక్కడ విజయం సాధించి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో ఆర్థికశాఖ మంత్రిగా కొనసా గారు. ఈ దఫా తెలుగుదేశం, బీజేపీ, జనసేనలు కూటమిగా పోటీ చేయడం, రాష్ట్రవ్యాప్తంగా ప్రభంజనం సృష్టించగా నెల్లూరు జిల్లాలో 10 అసెంబ్లీ స్థానాలకు గాను పదింటిని తెలుగుదేశం కైవసం చేసుకొని వైసీపీకి సున్నా మిగిల్చింది. 2014లో వైసీపీ అభ్యర్థిగా మేకపాటి గౌతంరెడ్డి విజయం సాధించారు. 2019 లో కూడా గౌతంరెడ్డి వైసీపీ అభ్యర్థిగా విజయం సాధిం చారు. ఆయన ఆకస్మిక మరణంతో 2022లో ఉప ఎన్నికలు జరుగగా గౌతం రెడ్డి సోదరుడు మేకపాటి విక్రమ్‌రెడ్డి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించా రు. 2024లో విక్రమ్ రెడ్డి మళ్ళీ వైసీపీ అభ్యర్థిగా పోటీ చేశారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ఆనం రామ నారా యణరెడ్డి కూటమి తరపున తెలుగుదేశం అభ్యర్థిగా విక్రమ్‌రెడ్డిపై పోటీ చేశారు. ఆయన అభ్యర్థిగా ఆత్మకూరులో అడు గుపెట్టగానే టీడీపీ శ్రేణుల్లో నూతనోత్సా హం ఆరంభం కాగా జనాల్లో ఆయన పట్ల శ్రద్ధ కనపడసాగింది. జిల్లా కేంద్ర సహ కార బ్యాంకు మాజీ చైర్మెన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి, జిల్లా, మండల వైసీపీ



నాయకులు కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, కాటంరెడ్డి నారశింహారెడ్డి, ఆత్మకూరు మండల అధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకట రమణమ్మ, వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, పలు వురు కౌన్సిలర్లు, నియోజకవర్గంలోని ఆత్మకూరు మున్సిపాలిటీ, ఆత్మకూరు, ఏఎస్‌పేట, అనంతసాగరం, చేజర్ల, మర్రి పాడు, సంగం మండలాలకు చెందిన పలువురు వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకు లు, కార్యకర్తలు అధికంగా తెలుగుదేశంలో చేరారు. ఎన్నికల ప్రచారంలో ఆనంకు జనం ప్రభంజనంగా బ్రహ్మారథం పట్టారు. మహిళలు మంగళ హారతులతో స్వాగతిం చారు. మాజీ ఎమ్మెల్యేలు బొల్లినేని కృష్ణయ్య నాయుడు, కొమ్మి లక్ష్మయ్యనా యుడు, కంచర్ల శ్రీహరినాయుడు, కంభం విజయరామిరెడ్డిలు ఆనం విజయం కోసం కృషిచేశారు. ఏదేమైనా 2024సంవత్సరం ఆత్మకూరు రాజకీయ పరిణామాలను పూర్తి గా మార్చివేసి తెలుగుదేశంకు వైభవం సమకూర్చి వైసీపీని తిరస్కరించగా.. టీడీపీలో అత్యంత ఉత్సాహం చోటుచేసు కోగా, అనూహ్యంగా కూటమిలో భాగంగా బీజేపీ, జనసేనలు కూడా అటు కేంద్రం లో, ఇటు రాష్ట్రంలో అధికారం పొందా మన్న సంబరం చోటు చేసుకుంది.







# విద్యుత్ చార్జీల పెంపు జగన్మోహనరెడ్డి చేసిన పాపం

## ఐదు సంవత్సరాల కాలంలో పది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** తెలుగు రాష్ట్రాలు విడిపోయిన అనంతరం 2014లో అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన అనుభవంతో లోటు విద్యుత్‌ను 2019కి మిగులు విద్యుత్తుగా చేసిన నేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ఉదయగిరి టీడీపీ మండల కన్వీనర్ సిహెచ్ బయన్న పేర్కొన్నారు. ఆదివారం ఉదయగిరిలోని టీడీపీ పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం ముఖ్య నేతలు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శుక్రవారం ఉదయగిరిలో వైసిపి నేతలు విద్యుత్ చార్జీలపై ర్యాలీ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసిన నిర్వాకం వల్లనే నేడు విద్యుత్ చార్జీల భారం అని తెలిపారు. నాడు జగన్మోహన్ రెడ్డి చేసిన పాపం నేడు విద్యుత్ చార్జీల భారం శాపంగా మారిందన్నారు. జగన్ అసమర్థత, విద్యుత్ సంస్థలపై పెరిగిన అప్పులు, పిటిపిఎస్, కృష్ణపట్నం థర్మల్, పోలవరం హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్ట్ జాప్యం, విద్యుత్తుకు నష్టం జరిగిందన్నారు. 5 సంవత్సరాల కాలంలో పది సార్లు విద్యుత్తు చార్జీలు పెంచారన్నారు. మైలవరం సోలార్ ప్లాంట్‌లపై దాడి చేసి ధ్వంసం చేయడం వల్ల 7వేల మెగావాట్ల విద్యుత్తు కోల్పోవడం జరిగిందన్నారు. దీనివల్ల విద్యుత్ చార్జీల భారం పడిందా తప్ప ఇందులో రాష్ట్ర ప్రభుత్వం తప్పిదం లేదన్నారు. టీడీపీ అధికారం చేపట్టిన అనతి కాలంలోనే ఎస్సీ ఎస్టీ బీసీ కులవృత్తుల వారికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామన్నారు. ఆక్వా రైతులకు ఒక రూపాయి 50 పైసలకే యూనిట్ విద్యుత్తు ఇవ్వడం జరుగుతుందన్నారు. నేడు రాష్ట్రంలో 20వేల మెగావాట్ల విద్యుత్తు సామర్థ్యం గల విద్యుత్తు ప్లాంట్లను చంద్రబాబు నాయుడు ప్రారంభించారన్నారు. జగన్ చేసిన పాపం ప్రజల మీద భారం పడిందా తప్ప ఇందులో రాష్ట్ర ప్రభుత్వం తప్పిదం ఏమీ లేదన్నారు. రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పిన మీలో ఏమాత్రం మార్పు రాలేదన్నారు. ఉదయగిరిలో మేకపాటి రాజగోపాల్ రెడ్డి మాట్లాడిన మాటలు నేతి బీరకాయలో నెయ్యి లాంటివి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు ఎస్‌కె రియాజ్ గండిపాలెం ప్రాజెక్టు అధ్యక్షులు వెంకటసుబ్బయ్య సీనియర్ నాయకులు గడ్డం వెంకటేశ్వర్లు బొజ్జ నర్సింలు వెంకటేశ్వర్లు వెంగయ్య బ్రహ్మారెడ్డి చెన్నారెడ్డి నల్లి పోగు రాజా నర్సింహులు తుమ్మల కిరణ్ మధు నాయుడు రాయుడు రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు మెయిన్‌రోడ్డు గోతులమయం - అవస్థలపర్వం




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని ఆర్టీసీడిపోనుండి సోమశిల రోడ్డు సెంటర్ వరకు మెయిన్‌రోడ్డు దశాబ్దకాలంగా విస్తరణకు నోచుకొనక ట్రాఫిక్ అవస్థలతో జనాలు సతమతమవుతుండగా ఈరోడ్డు అడుగడుగునా గుంతలుపడి గోతులమయమై జనాల అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఈరోడ్డును విస్తరించి అందరికీ సౌకర్యవంతంగా ఉంచాలని 13సంవత్సరాల క్రితం నిధులు మంజూరు చేయించి మధ్యలో డివైడర్లు, సెంట్రల్‌లైటింగ్ వేయించేలా ఆదేశాలిచ్చారు. కాగా కొందరు రోడ్డుఅంచున భవనాలున్న వారు అభ్యంతరాలు తెలుపడం, కోర్టు ద్వారా స్టేలు తేవడం, స్టే విరమణ అయ్యాక నిధులకొరత వెరసి ఈరోడ్డు విస్తరణకు పట్టిన గ్రహణం వీడడం లేదు. కాగా ఈరోడ్డుకు అడుగడుగునా లోతైన గుంటలు పడి వాహనాకారులు, పాదచారులు నానా అవస్థలు పడుతున్నారు. రోడ్డు విస్తరణ జరుగకపోగా కనీసం ఉన్నరోడ్డునైనా మరమ్మత్తులు చేయాలన్న ఆలోచన అటు ఆర్‌అండ్‌బి అధికారులకు కానీ, మున్సిపల్ పాలకులకుకానీ కలుగలేదు. రెవిన్యూడివిజన్, మున్సిపల్ కేంద్రంగా ఉన్న ఆత్మకూరు పట్టణంలో మెయిన్‌రోడ్డు నిత్యం వందలాది వాహనాలు తిరుగుతూ రద్దీగా ఉంటుంది. ప్రతినిత్యం ఈరోడ్డుపై సోమశిలరోడ్డు సెంటర్, పోలీస్‌స్టేషన్ ఎదుట ట్రాఫిక్ గంటలకొద్దీ స్థంభిస్తుంటుంది. ఇదే రోడ్డుపై పెద్దపెద్ద టర్బోలు కూడా ఇసుక లోడుతో వెళుతుంటాయి. ఇక ఈరోడ్డుకు పడిన గుంటలతో అన్నివాహనాల వారు ఇబ్బందిపడుతుండగా ద్విచక్రవాహనకారులు మరింతగా ఇబ్బందిపడుతూ వర్షాలసమయంలో ప్రమాదాలకు గురవుతుంటారు. నిత్యం ఇదే రహదారిపై నడిచే ఆర్‌అండ్‌బి అధికారులు, మున్సిపాలకులు ఏమాత్రం స్పందించకపోతుండడం అత్యంత విచారకరం. ఇటీవల ఆత్మకూరు శాసనసభ్యులు, రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఈరోడ్డు ఇబ్బందికరంగా ఉన్నందున త్వరలో విస్తరణకు చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. అయితే ఆపనులు జరిగేలోగా గుంటలతో తీవ్ర ఇబ్బందికరంగా ఉన్న ఆ రోడ్డుకు మరమ్మత్తులు చేయించి ఇబ్బందులు తొలగించాలని జనాలు కోరుతున్నారు.

## పలువురు టీడీపీ శాశ్వత సభ్యత్వ స్వీకరణ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నియోజకవర్గానికి చెందిన పలువురు టిడిపి నాయకులు ఆదివారం రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి సమక్షంలో టీడీపీ శాశ్వతసభ్యత్వం స్వీకరించారు. మంత్రి ఆనం ఆధ్వర్యంలో నియోజకవర్గంలో టీడీపీ సభ్యత్వం నమోదు ముమ్మరంగా జరుగుతుండగా పలువురు నాయకులు పార్టీ శాశ్వత సభ్యత్వం కూడా ఇప్పటికే స్వీకరించారు. కాగా ఆదివారం కూడా అధికంగా నాయకులు శాశ్వతసభ్యత్వం స్వీకరించారు. సోమశిల ప్రాజెక్టు కమిటీ చైర్మన్ వేలూరు కేశవచౌదరి, అప్పారావుపాళెంకు చెందిన నాయకుడు కిలారి సుబ్రహ్మణ్యం నాయుడు, మర్రిపాడు మండలానికి చెందిన కన్నమనేని నాగేశ్వరరావు, దేవరాల గంగాధరయాదవ్, జి.వెంకటేశ్వర్లు, చేజర్ల మండలానికి చెందిన అన్నలూరు శ్రీనివాసులునాయుడు, గొర్ల పెంచలయ్య, కొమ్మి తిరుపతినాయుడు, వడ్డమూడి పెంచలయ్య, గుత్తా వెంకటకృష్ణారావు, వేలూరు రేవతి, వేలూరు దీపక్‌చౌదరి, షేక్ మస్తాన్, ముళ్లపూటి హరీష్, స్వర్ణా మ్మోహన్‌లు లక్షరూపాయలవంతున చెల్లించి టీడీపీ శాశ్వతసభ్యత్వం స్వీకరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు తాళ్ళూరు గిరినాయుడు, పుట్టంబ్రహ్మానందరెడ్డి, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాపుసంఘ నాయకులకు ఘనసన్మానాలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాయలసీమ బలిజమహాసభ ఆధ్వర్యంలో ఆదివారం నెల్లూరులోని కాపుభవన్‌లో మహాసభ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు వెలిశెట్టి శ్రీహరిరాయల్ ఆధ్వర్యంలో నిర్వహించిన బలిజ ఆత్మీయ మహాసభలో జిల్లా వ్యాప్తంగా పలువురు కాపు నాయకులను ఘనంగా సన్మానించారు. అతిథిగా రాష్ట్ర పురపాలకశాఖామాత్యులు డాక్టర్ పొంగూరు నారాయణసతీమణి రమాదేవి హాజరయ్యారు. పలువురు విద్యార్థులకు నగదు పారితోషికాలను అందజేశారు. పలువురికి ప్రతిభాపురస్కారాలను అందజేశారు. ఆత్మకూరుకు చెందిన రిటైర్డ్ టీచర్, కాపు నాయకుడు నలిశెట్టి జగదీశ్వరరావును, సీనియర్ జర్నలిస్ట్ సోమా వెంకటసుబ్బయ్యలను ఘనంగా శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. పెద్దఎత్తున జరిగిన ఈకార్యక్రమంలో జిల్లానలుమూలల నుండి అధికంగా బలిజసంఘీయులు హాజరుకాగా ఆత్మకూరు నియోజకవర్గం నుండి కూడా అధికంగానే హాజరయ్యారు.

## ఆత్మకూరు పట్టణ బిజెపి అధ్యక్షుడుగా సంతోష్‌కుమార్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణ(మున్సిపాలిటీ) భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడుగా నున్నా సంతోష్‌కుమార్‌ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక త్రికోటేశ్వరకళ్యాణమండపంలో జరిగిన సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. సీనియర్ బిజెపి నాయకుడు బత్తల కృష్ణయ్య ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. పట్టణ బిజెపి నూతనఅధ్యక్షుడుగా నున్నా సంతోష్‌కుమార్‌ను అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీనాయకులు, కార్యకర్తలు ఆయనను అభినందించారు. ఈసందర్భంగా సంతోష్‌కుమార్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో అందరూ ఏకగ్రీవంగా పట్టణ బిజెపి అధ్యక్షుడుగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలని, తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా తనవంతుగా పార్టీబలోపేతానికి, పార్టీపటిష్ఠతకు కృషిచేస్తానని ఆయన పేర్కొన్నారు. పార్టీ నేతల సహకారంతో తాను అధ్యక్షబాధ్యతలు నిర్వహిస్తానని, పార్టీని మరింతగా వృద్ధిచెందేలా తాను శాయశక్తులా కృషిచేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కుడుముల సుదాకర్‌రెడ్డి, కరటంపాటి సుధాకర్, దేగా పెంచలరెడ్డి , నలిశెట్టి జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్లు అరెస్ట్.. నగదు స్వాధీనం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాజేశ్వరరావుకు అందిన సమాచారం మేరకు కావలి మండలం కొండయ్య గారిపాలెం గ్రామంలో పోలేరమ్మ గుడి ప్రక్కన నలుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని కావలి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ జి.రాజేశ్వరరావుకు సమాచారం అందగా వెంటనే కావలి రూరల్ ఎస్ఐ తిరుమలరెడ్డిని విషయాన్ని అందించగా వారి సిబ్బందితో కలిసి అక్కడ పేకాట ఆడుతున్న వారిని పట్టుకొని వారి వద్ద ఉన్న 1280ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. అనంతరం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మాట్లాడుతూ.. రూరల్ ప్రాంతాల్లో కొని గ్రామాల్లో కానీ మరి ఎక్కడైనా పేకాట కోడిపందాలు ఆడుతున్నట్లు, గంజాయి అమ్ముతున్నట్లు సమాచారం ఉన్నచో వెంటనే పోలీసులకు తెలియజేయాలని సమాచారం అందించిన వారి విషయం గోప్యంగా ఉంచడం జరుగుతుందని సమాజంలో మాదకద్రవ్యాలను అరికట్టాలంటే ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని వారు కోరారు.

# అట్టహాసంగా రాయలసీమ బలిజ ఆత్మగౌరవ సభ

- ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి నారాయణ సతీమణి రమాదేవి
- బలిజ మెరిట్ విద్యార్థులకు ఉపకార వేతనాలు, అవార్డులు అందచేత
- ప్రతిభావంతులకు బలిజ బంధు పురస్కారాలు అందచేసిన రమాదేవి
- రాయలసీమ బలిజ మహాసభ 2025 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ





**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ఇరుకళలపరమేశ్వరి ఆలయం సమీపంలోని కాపు భవన్‌లో.. మిరియాల వెంకట్రావు, వంగవీటి మోహన రంగా జయంతులను పురస్కరించుకుని, రాయలసీమ బలిజ ఆత్మగౌరవ సభ అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి విచ్చేశారు. రాయలసీమ బలిజ మహాసభ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు శ్రీహరి రాయలు వెలిశెట్టి ఆధ్వర్యంలో రమాదేవికి అపూర్వ స్వాగతం పలికారు. ఆమె జనసేన, టీడీపీ నాయకురాళ్లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా రమాదేవిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం బలిజ పేద మెరిట్ విద్యార్థులకు ఉపకార వేతనాలు, టాలెంట్ అవార్డులు, ప్రతిభావంతులకు ప్రతిభా పురస్కారంతోపాటు ముఖ్య అతిథులకు పొంగూరు రమాదేవి చేతుల మీదుగా బలిజ బంధు పురస్కారాలు అందచేసి అభినందించారు. ఈ సందర్భంగా రమాదేవి మీడియాతో మాట్లాడుతూ.. బలిజ పేద మెరిట్ విద్యార్థులకు ఉపకార వేతనాలు అంద చేయడం గొప్ప విషయమని నిర్వాహకుల్ని కొనియాడారు. బలిజలందరూ ఐక్యమత్యంగా ఏకమై సమావేశం నిర్వహించుకోవడం అభినందనీయమ న్నారు. ముఖ్యంగా మంత్రి నారాయణ సహాయ సహకారాలు కూడా బలిజలకు ఉంటాయని ఆమె ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన వెలిశెట్టి శ్రీహరి రాయలుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేస్తున్నాని చెప్పారు. రాయలసీమ బలిజ మహాసభ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు శ్రీహరి రాయలు మాట్లాడారు. రాయలసీమ బలిజ 2025 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించి అందరికి పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో బలిజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, బలిజ విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తూర్పు పడమర ప్రాంతాలను కలిపేలా రైల్వే ప్లై ఓవర్

- ఆర్యవైశ్యులకు అన్నివేళలా అండగా ఉంటా..
- ఆర్యవైశ్యులందరూ నా కుటుంబ సభ్యులు లాంటివారు..
- ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశంలో కోటంరెడ్డి వ్యాఖ్యలు..
- స్వేచ్ఛగా వ్యాపారాలు చేసుకుండేందుకు కృషి చేస్తా..
- వైసీపీ హయాంలో వ్యాపారస్తులను బెదిరించి వారిని ఇబ్బంది పెట్టారు
- నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరులోని తూర్పు పడమర ప్రాంతాలను కలిపేలా రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్నారు. స్టోన్ హౌస్ పేటలోని పాండురంగ అన్నదాన సమాజంలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి సంధ్య, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిని ఆర్యవైశ్యులు గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ ఆర్యవైశ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆయన అన్నారు. తన పొలిటికల్ కెరీర్లో ఆర్యవైశ్యుల సహకారం మరువలేనిదని స్పష్టం చేశారు. స్టోనోస్ పేటను పొట్టి శ్రీరాములు నగర్‌గా మార్చాలని మొదట్లో తానే ప్రతిపాదన తీసుకొచ్చానని.. దానికి కట్టుబడి ఉన్నట్లు ఆయన అన్నారు. రెండోసారి నుడా చైర్మన్గా బాధ్యతలు చేపట్టడం తనకెంతో సంతోషంగా ఉందని ఆయన వెల్లడించారు. నెల్లూరులో తూర్పు పడమర ప్రాంతాలను కలిపేలా రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి ముడా తరుపున కృషి చేస్తానని, మంత్రి నారాయణ సహకారంతో అవసరమైతే ముఖ్యమంత్రిని కూడా కలుస్తానంటూ వ్యాఖ్యానించారు. గతంలో తాను నుడా చైర్మన్‌గా ఉన్న సమయంలో కేంద్ర ప్రభుత్వ సహకారం చాలా తక్కువగా ఉన్నదని అందుకే రైల్వే బ్రిడ్జి ఆలోచనను విరమించుకున్నట్లు వెల్లడించారు. ఈసారి కేంద్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి తూర్పు ప్రాంత ప్రజల కష్టాన్ని తీర్చేందుకు రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి సహకరిస్తానని స్పష్టం చేశారు. రూరల్ పరిధిలో ఎన్టీఆర్ పార్క్, ఎన్టీఆర్ నక్లెస్ రోడ్డు నిర్మాణానికి గతంలో తన వంతు సహకారం ఉందన్నారు.. వైసీపీ ప్రభుత్వంలో వ్యాపారస్తులను బెదిరించి, అధికారుల చేత దాడులు చేయించారని, అలాంటివి లేకుండా చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. వ్యాపారస్తులు అందరూ స్వేచ్ఛగా తమ వ్యాపారాలు చేసుకునే వాతావరణాన్ని కల్పిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు భోగనాథం కిషోర్, పెసల నరసింహస్వామి, భవనాసి సురేష్ బాబు, షణ్ముఖరావు, కోట గురుబ్రహ్మం, శ్రీరామ్ సురేష్, కొండా ప్రవీణ్ శేఖర్, మెంటా బ్రహ్మగుప్త, దాస లక్ష్మీనారాయణ ఆర్‌కెటి శేషయ్య తదితరులు పాల్గొన్నారు.



## కృష్ణపట్నం కాలువలో చెత్త తొలగింపు పనులు

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఏపీ జెన్కో రోడ్డు మార్గం– బ్రహ్మదేవి బుడ్డీ డ్రెయిన్ బావుల వద్ద కృష్ణపట్నం కాలువలో ఆదివారం ముత్తుకూరు సాగునీటి వినియోగదారుల సంఘం అభివృద్ధి పనులు చేసింది. ఇక్కడ చెత్త, చెదారంతో పాటు వ్యర్థ పదార్థాలు ఎక్కువగా ఉండడంతో దిగువ ప్రాంతానికి నీటి ప్రవాహం తగ్గిపోయింది. దీంతో రైతులు అవస్థలు పడ్డారు. వెంటనే సాగునీటి సంఘం ఉపాధ్యక్షుడు దువ్వూరు వివేకానంద రెడ్డి చొరవ తీసుకున్నారు. జేసీబీతో అక్కడ పేరుకుపోయిన చెత్త చెదారం తొలగించే పనులు చేయించారు. దాదాపు నాలుగు ట్రాక్టర్ల వ్యర్థాలు బయటకు వచ్చాయి. దీంతో సాఫీగా నీటి ప్రవాహం జరిగింది. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో ఈ పనులు చేశామని ఉపాధ్యక్షులు తెలిపారు.

## టీడీపీ శాస్వత సభ్యత్వం తీసుకున్న ఎంపీటీసీ షేక్ మస్తాన్



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా జరుగుతున్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరు గిరినాయుడు ఆధ్వర్యంలో చేజర్ల మండలం పుట్టుపల్లి ఎంపీటీసీ సభ్యులు షేక్ మస్తాన్ సంతపేటలోని ఆనం రామనారాయణ రెడ్డి నివాసం నందు ఆదివారం తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు.

## గుత్తా వెంకటకృష్ణారావు టీడీపీ శాశ్వత సభ్యత్వం



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాళ్లూరి గిరినాయుడు సూచనలతో చేజర్ల మండలం ఉలవపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుత్తా వెంకటకృష్ణారావు ఆదివారం సంతపేటలోని ఆనం రామనారాయణ రెడ్డి నివాసం నందుతెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు.

## స్మశాన వాటిక స్థలానికి హద్దులు ఏర్పాటు చేయాలి



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం విశ్వనాథరావు పేట పంచాయతీ కొత్తూరు గ్రామ స్మశాన వాటిక స్థలం ఆక్రమణకు గురైందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో విశాలంగా ఉన్న స్మశాన వాటిక స్థలాన్ని ఆనుకుని ఉన్న పొలానికి సంబంధించిన వారు ఆక్రమించుకున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. స్మశాన వాటిక స్థలంపై రెవిన్యూ అధికారులు భూ సర్వే నిర్వహించి ఆక్రమణకు గురికాకుండా స్మశాన వాటిక స్థలాన్ని కాపాడాలని స్మశాన వాటికకు హద్దులు ఏర్పాటు చేయాలని వేడుకుంటున్నారు.

## క్షమాపణ చెప్పాలి.. రాజీనామా చేయాలి

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను అవమాన పరిచిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వెంటనే క్షమాపణ చెబుతూ పదవికి రాజీనామా చేయాలని జిల్లా రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఐ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు మీడియాతో మాట్లాడారు. రెండు రోజుల్లో నిరసన కార్యక్రమాలు చేపడతామని నాయకులు పేర్కొన్నారు. పదవికి రాజీనామా చేయకపోతే ఏ ఒక్క రాష్ట్రంలో కూడా హెూం మంత్రి తిరగలేడని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ నగర్‌లో సీపీఎం ఇంటింటికి విస్తృత ప్రచారం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** 27వ మహాసభలు ఇంటింటి ప్రచారం సందర్భంగా ఆదివారం ఉదయం సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ నెల్లూరు నగరం మినీ బైపాస్ రోడ్ ఏర్పాటులో భాగంగా 1981లో ఎద్దల రేవు సంఘాన్ని ఎన్టీఆర్ నగర్‌గా మార్చిన ఘనత సిపిఎం పార్టీది అని, నెల్లూరు సిటీలో పేదోడి చేత జెండా పట్టించి ఇళ్ల స్థలాల పోరాటాలు చేసి వేలాది మందికి నీడను కల్పించిన ఏకైక పార్టీ సీపీఎం అని తెలిపారు. పుచలపల్లి సుందరయ్య కాలనీ, మన్సూర్ నగర్, రామచంద్రారెడ్డి నగర్, జనార్దన్ రెడ్డి కాలనీ, భగత్ సింగ్ కాలనీ మొదలగు అత్యధిక ప్రాంతాలు సీపీఎం పోరాటాల వల్లే ఏర్పడ్డాయి అని తెలిపారు.నెల్లూరు సిటీ లో సామాన్య, మధ్యతరగతి ప్రజలు నివసించే 70 శాతానికి పైగా ప్రాంతాలలో ఇళ్లకు మరియు స్థలాలకు రిజిస్ట్రేషన్ సౌకర్యాలు లేవు అని సామాన్యుల నివసించే ప్రాంతాలపై పాలకుల వివక్ష నేటికీ కొనసాగుతుందని రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించేంతవరకు భవిష్యత్తులో పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. 2025 ఫిబ్రవరి 1, 2, 3 తేదీలలో జరుగు రాష్ట్ర మహాసభలలో – ప్రజా సమస్యలపై సిపిఎం నిర్వహించే పోరాటాలలో వేలాదిగా ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నగర కమిటీ సభ్యులు మూలం ప్రసాద్, శాఖ కార్యదర్శులు గద్దం శ్రీనివాసులు రెడ్డి, మట్టిపాటి శ్రీనివాసులు, లోకేష్ స్థానిక నాయకులు బాబు, పసుపులేటి మల్లికార్జున, రామిశెట్టి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, కొమరగిరి సుబ్బారావు, గోపాల్, శేషయ్య, సాయి గణేష్, ప్రవీణ్, బాబి, ప్రణీత్, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థికసాయం




**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని స్టోన్ హౌస్ పేటకు చెందిన పసుపులేటి ముని కుమార్ వసంత దంపతుల కుమారుడు తల సేమియా వ్యాధితో బాధ పడుతున్న విషయం తెలిసి వారికి జనసైనికుడు యంగ్ అసోసియేషన్‌కు చెందిన నంబీ ఈశ్వర్ రూ.20వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం అభినందనీయమని జనసేన సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్ పేర్కొన్నారు. శనివారం గోమతి నగర్‌లోని పార్టీ కార్యాలయం నగదు అందజేశారు. ఇప్పటికే వైద్య ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.10లక్షల ఆర్థిక సహాయం అందిందని, మిగతా పదిహేను లక్షలు అవసరం అవుతుందని వైద్యులు చెప్పడంతో ఆ దంపతులు ఇబ్బంది పడుతున్నారని, ఈరోజు ఈశ్వర్ చేసిన సహాయం స్ఫూర్తిగా తీసుకొని దాతలు ఆ బిడ్డ వైద్యానికి ఆర్థిక సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. మరో జనసైనికుడు కరీం రూ.3వేల రూపాయల సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందర రామిరెడ్డి కృష్ణారెడ్డి, ఏటూరు రవికుమార్, షేక్ కరీం. అనుదీప్ రెడ్డి, పవన్ యాదవ్, మహేష్, మనోజ్, జమీర్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశుద్ధమైన నీటి సరఫరాకు నిరంతర పర్యవేక్షణ చేయండి : కమిషనర్ సూర్య తేజ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగర వ్యాప్తంగా ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకుల ద్వారా అందిస్తున్న మంచినీటి సరఫరా పరిశుద్ధంగా ఉండేలా నిరంతరం పర్యవేక్షించాలని ఇరిగేషన్, ఇంజనీరింగ్ అధికారులను కమిషనర్ సూర్య తేజ ఆదేశించారు. సంగం మండలం మహమ్మదాపురంలోని మంచినీటి శుద్ధి కేంద్రాన్ని అధికారులతో కలిసి కమిషనర్ ఆదివారం పరిశీలించారు. పెన్నానదినుంచి నీటిని సేకరిస్తున్న కేంద్రంలోని 122 ఎమ్.ఎల్.డి సామర్థ్యం గల ఇన్ టేక్ వెల్‌ను పరిశీలించిన కమిషనర్ వివిధ విభాగాల పనితీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా నీటి శుద్ధత ప్రమాణాలను వంద శాతం పాటించాలని, నగరానికి మంచినీటి సరఫరాలో ఏలాంటి అంతరాయం కలుగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. నీటి శుద్ధతకు అవసరమైన క్లోరినైజేషన్, ఇతర పద్ధతులను క్రమంతప్పకుండా పాటించాలని కమిషనర్ ఆదేశించారు.

## గ్రహణం మొర్రి బాధితులకు
# ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం విశ్వనాథరావుపేట్ పంచాయితీలోని అక్షయ ఉమెన్ అసోసియేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విజయవాడ గన్నవరంకు చెందిన డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలోని గ్రహణం మొర్రి ఉన్న వాళ్లకి వైద్య పరీక్షలు నిర్వహించారు. మండలంలోని వివిధ ప్రాంతాల నుండి 20మందికి పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య పరీక్షల్లో 5మందిని ఎంపిక చేశారు. ఎంపిక అయిన వాళ్ళు జనవరి 11వ తేదీ నుండి 20వ తేదీ లోపు డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ ఇనిస్టూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ మరొమారు వైద్య పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ కి అవసరం, ఆపరేషన్ అవసరం లేని వాళ్ళకి ఫ్రీ మెడిసిన్‌తోపాటు ఉచిత రవాణా సౌకర్యం వసతులు కల్పిస్తుందని ఫ్యూచర్ ఆఫ్ స్మైల్ వాళ్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథరావుపేట సర్పంచ్ గందూరి మంజుల, టీడీపీ మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, అక్షయ ఉమెన్ అసోసియేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ అధినేత బాల శైలజ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## నరసింహ స్వామిని దర్శించుకున్న కమిషనర్



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండ పై వేంచేసియున్న శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానంకు నెల్లూరు మునిసిపల్ కమిషనర్ సూర్యతేజ కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామి వారిని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు, అధికారులు వారికి ఆలయమర్యాదలతో స్వాగతం పలికిన అనంతరం స్వామి వారికి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ అర్చకులు ఆలయ చరిత్రను వివరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో అర్చక సిబ్బంది, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బిర్యాని సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యేలు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణ మాంసాహార ప్రియులకు అందుబాటులో ధరలు ఉండేందుకు కావలి పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో నూతనంగా బొందం బాబాయ్ బిర్యాని హోటల్‌ను ఆదివారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కలిసి ప్రారంభించారు. రుచికరమైన నాణ్యమైన ఆహార పదార్థాలను వినియోగదారులకు అందించి మంచి కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చేందుకు నిర్వాహకులు ప్రయత్నం చేయాలని అలాగే నిల్వ ఉంచినా మాంసాన్ని ఉపయోగించకుండా ప్రజల ఆరోగ్యాన్ని కూడా దృష్టిలో ఉంచుకొని నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు చొరవ తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు హోటల్ యాజమాన్యం పాల్గొన్నారు.

## తెలుగుదేశం శాశ్వతసభ్యత్వం స్వీకరించిన 'కిలారి'



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం అప్పారావుపాలెంకు చెందిన నియోజకవర్గ తెలుగుదేశం నాయకుడు కిలారి సుబ్రహ్మణ్యం నాయుడు తెలుగుదేశం పార్టీ శాశ్వతసభ్యత్వం స్వీకరించారు. ఆదివారం స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి సమక్షంలో సుబ్రహ్మణ్యంనాయుడు పార్టీ శాశ్వతసభ్యత్వం స్వీకరించారు. పార్టీలో అత్యంత చురుగ్గా, మంత్రి ఆనంకు అత్యంత సన్నిహితుడుగా ఉన్న సుబ్రహ్మణ్యంనాయుడు మంత్రి సూచనలతో పార్టీకి ఒక లక్షరూపాయలు చెల్లించి శాశ్వతసభ్యత్వం స్వీకరించారు. ఆయనను తెలుగుదేశం నాయకులు అభినందించారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పుట్టం బ్రహ్మానందరెడ్డి, నియోజకవర్గ టిడిపి నాయకులు తాళ్ళూరు గిరినాయుడు, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈ ప్రాంతవాసుల చిరకాల కల ఈ రోడ్డు

- ఈ ప్రాంతవాసుల చిరకాల కల ఈ రోడ్డు
- ఎన్నికల వరకే రాజకీయాలు
- ఎన్నికలు తరువాత రాజకీయ జెండాలు లేకుండా అభివృద్దే అజెండాగా పనిచేద్దాం
- టెంకాయ కొడితే పని పూర్తి కావాల్సిందే రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 26వ డివిజన్, డ్రైవర్స్ కాలనీ బిట్ 2లో షుమారు 40లక్షల రూపాయల నిధులతో డబ్ల్యూబిఎం రోడ్డు పనులకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తదితరులు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 6నెలల్లో ఈ 26వ డివిజన్‌లో 1కోటి 25లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నా యన్నారు. గత వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అభివద్ధి పనులకు నిధులు కావాలని అడిగినా స్పందించే నాథుడే లేడన్నారు. ఎన్నికలవరకే రాజకీయాలని ఎన్నికలు తరువాత రాజకీయ జెండాలు లేకుండా అభివృద్దే అజెండాగా పని చేద్దామన్నారు. ఎన్నికలవేళ మాత్రమే వచ్చే రాజకీయ నాయకులు చాలామంది ఉంటారు. ఎన్నికలు ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజల మధ్య ఉండడం నాకు ఇష్టమన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ ఊరందూరు సురేంద్రబాబు, నాయకులు బూడిద పురుషోత్తం యాదవ్, శివ చారి, జహీర్, నరసింహ ముదిరాజు, వెంకన్న, ఎల్.పి. కృష్ణారెడ్డి, గౌస్, మాధవి, జావిద్, రామ్మూర్తి, కార్తీక్, బంటి, నౌషాద్, రఘు, నస్రు, బాబు, రఫీ, శంకర్, కృష్ణారెడ్డి, రాజేష్, ఏజాస్, కాలేషా, సర్దార్, చాన్ భాష, రఫీ, సరిత, నజీర్, నాగూర్, లోహిత్, షమీర్, షాహుల్, సల్మాన్, జనసేన నాయకులు సూచిత్‌లు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ భారత్, ఉచిత 5లక్షల అరోగ్య కార్డ్ నమోదు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ 38వ డివిజన్ సోమశేఖర పురంలో, ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన (పీఎంజేఏవై) స్కీమ్, 70 సంవత్సరాలు దాటిన వృద్ధులను ఆయుష్మాన్ భారత్ పథకంలోకి ఎన్రోల్మెంట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. ఇంతకుముందు పేదవాళ్లు వైద్యం చేయించుకోవాలంటే నగలు గాని భూమిని గాని తాకట్టు పెట్టుకొని లేదా అమ్ముకొని వైద్యం చేయించుకునే వారిని నరేంద్ర మోడీ ఈ ఆయుష్మాన్ భారత్ పథకం ప్రవేశపెట్టిన తర్వాత నిరుపేదలు ఎవరికి ఆర్థిక భారం పడకుండా ఉండాలని ఉద్దేశంతో 70 దాటిన వృద్ధులు ఆదా యంతో సంబంధం లేకుండా ఎవరైనా నమోదు చేసుకోవచ్చని దేశంలో ఎక్కడైనా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నెట్వర్క్ ప్రైవేటు, ప్రభుత్వ ఆసుపత్రిల్లో చికిత్స చేసుకోవచ్చని ఆయన అన్నారు. 70 ఏళ్ల వయసు లోపల ఉండే వారికి రేషన్ కార్డు తప్పనిసరి అని, అలాగే ఆశా వర్కర్లు, అంగన్వాడీలకు కూడా ఈ స్కీం వర్తిస్తుందని ఆయన అన్నారు. మీ దగ్గరలో ఉన్న సీఎస్‌సీ, మీసేవ సెంటర్స్‌లో లేదా మొబైల్ యాప్ ఇన్స్టాల్ చేసుకొని మీరే నమోదు చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో రామలింగాపురం మండల ప్రధాన కార్యదర్శి ముసునూరు సుబ్బారావు, మండల ఉపాధ్యక్షులు అవినాష్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# సీఐ చేతుల మీదుగా నూతన రెస్టారెంట్ ప్రారంభం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణ పరిధిలోని ఆర్టీసీ డిపో సమీపంలో స్పార్క్ సిటీ ఎదురుగా జీపీఆర్ గ్రూప్ హోటల్స్ వారి నూతన బ్రాంచ్ నషా ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ఆదివారం ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గంగాధర్ ఎస్ఐ జిలానీలు ప్రారంభించారు. పట్టణంలోని ఈ నూతన రెస్టారెంట్‌ను సీఐ గంగాధర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. నషా రెస్టారెంట్ ఈటింగ్ రూమ్స్‌ను ఎస్ఐ జిలాని రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు సీఐ, ఎస్ఐలకు ధన్యవాదాలు తెలుపుతూ వారిని సత్కరించారు. హోటల్ ప్రారంభించిన అనంతరం సీఐ గంగాధర్ హోటల్ నిర్వాహకులతో ఇక్కడకు వచ్చే పట్టణవాసులకు భోజన ప్రియులకు రుచికరమైన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని నాణ్యతలో ఎటువంటి తేడా లేకుండా ప్రజలకు ఇబ్బంది కలగకుండా హోటల్ నిర్వహణ చేసుకోవాలని సూచించారు. తమ హోటల్ ప్రారంభానికి ఆహ్వానించిన వెంటనే విచ్చేసిన సీఐ గంగాధర్, ఎస్ఐ జిలానీలకు నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం హోటల్ మేనేజ్మెంట్ మాట్లాడుతూ.. నాణ్యమైన వివిధ రకాల వంటలతో ప్రజల మన్ననలు పొంది వారి సహకారంతో తమ హోటల్ వ్యాపార రంగం అభివృద్ధి చెందుతున్నామని ఆత్మకూరు ప్రజలకు భిన్నమైన రుచులను అందించేందుకు తమ నూతన బ్రాంచ్‌గా నషా రెస్టారెంట్‌ను ప్రారంభించామని ప్రారంభ సందర్భంగా తమ హోటల్‌లో భోజనం చేసే వారికి టోకన్స్ అందించి ప్రతి ఆదివారం లక్కీ డ్రిప్ డ్రా తీసి ఖాతాదారులకు టీవీ, వాషింగ్ మిషన్, గోల్డ్ కాయిన్స్ లాంటి వివిధ రకాల బహుమతులను అందిస్తామని తెలిపారు.

## పంచాయతీ అభివృద్ధికి చర్యలు




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పాలక మండలి, ప్రజల సహకారంతో పంచాయతీ అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నట్లు సర్పంచ్ గొల్లపల్లి కల్పన పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో పాలకవర్గంతో సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీలో ఏర్పాటు చేయాల్సిన రహదారులు. డ్రైయిన్ల నిర్మాణంపై చర్చించారు. వీధిదీపాల ఏర్పాటుతోపాటు పారిశుధ్యం మెరుగుకు చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి సమస్య తలెత్తకుండా ముందుజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గుంటుపల్లి మాల కొండయ్యచౌదరి, పంచాయతీ కార్యదర్శి నాగూర్ లు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై మెరుపు దాడులు



**కోవూరు, మేజర్‌న్యూస్ :** కోవూరు మండలం పెద్ద పడుగుపాడు, ఎన్టీఆర్ మిక్స్ కాలనీ దగ్గరలో ఉన్న ఒక గృహం నందు పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు నెల్లూరు రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు పర్వేక్షణలో కోవూరు సిఐ వి.సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కోవూరు ఎస్ఐ వై.రంగనాథ్ గౌడ్ సిబ్బందితో కలసి పేకాట ఆడుతున్న 7 మంది వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుండి 1,72,580/- రూపాయలు నగదు, 1 కారు, 4 మోటర్ సైకిల్‌లు, 7 సెల్ ఫోన్లు స్వాదీనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కోవూరు ఎస్ఐ రంగనాథ్ గౌడ్ మాట్లాడుతూ.. కోవూరు మండల పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠినమైన చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు.

## ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోనే శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలుగు భారతి సేవాసమితి సహకారంతో ముందస్తు సంక్రాంతి సంబరాలను అత్యంత వేడుకగా కోలాహలంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. పట్టణంలో ఉన్న తూర్పు వీధి అలగనాథ స్వామి ఆలయ సమీపంలో రైస్ మిల్లు ఆవరణంలో ఆదివారం 9 గంటల నుంచి రాత్రి 8:00 గంటల వరకు ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా నిర్వాహకులు కంచి పరమేశ్వర్ దంపతులు సేవా సమితి నిర్వాహకులు మహిళలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. మహిళలకు స్పూన్, ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీలలో అధిక సంఖ్యలో మహిళ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ముగ్గుల పోటీలలో 80మందికి పైగా పాల్గొన్నారు. పురుషులకు కూడా పలు పోటీలు నిర్వహించారు. అనంతరం పోటీలలో విజయం సాధించిన వారికి నగదు ప్రోత్సాహ బహుమతులు అందజేశారు. వరుసగా రెండవ ఏడాది నిర్వహించిన ముందస్తు వేడుకలను తిలకించేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మైదాన ప్రాంత గిరిజనుల రాజకీయ ప్రాతినిధ్య సదస్సు

## ఐక్యంగా ఉద్యమించాలని నిర్ణయం



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని జయభారత్ హాస్పిటల్‌లో మైదాన ప్రాంత గిరిజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మైదాన ప్రాంత గిరిజనుల రాజకీయ ప్రాతినిధ్య సదస్సు ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం, తెనాలి జిల్లాల గిరిజనుల ప్రతినిధులు పాల్గొన్నారు. మైదానం ప్రాంత గిరిజన సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ పొట్లూరి శ్రీనివాసులు మాట్లాడుతూ.. గిరిజన సంఘాలన్నీ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా 2026లో వచ్చే డిలిమిటేషన్‌లో కమిటీలో మైదానం ప్రాంతాల గిరిజనులకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పులి చెంచయ్య మాట్లాడుతూ.. గిరిజనుల హక్కుల కోసం జరిగే పోరాటాలకు తమ సంఘం మద్దతు ఇస్తుందని ప్రకటించారు. యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసి పెంచలయ్య మాట్లాడుతూ.. జిల్లా అను యూనిట్‌గా తీసుకొని ఎస్టీ రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈగ శ్రీనివాసరావు, తుపాకుల హరిప్రసాద్, మల్లవరపు రమణమ్మ, కేసి పెంచలయ్య, చేవూరు సుబ్బారావు, దాసరి పోలయ్య, బాపట్ల వేంకటపతి, ముత్యం నరసింహులు, దీన దయాళ్ చందమామలా కోటయ్య, భౌజ్జప్ప, వెతగిరిత సుధక్రరావు, ఈగ రామయ్య, కుడుముల రామచంద్రయ్య, బాపట్ల శివ కృష్ణ, పాలకుర్తి శ్రీనివాసులు, చచ్ఛాల ప్రసాద్, శరవణ జగన్నాథం వైకుంతం కొవరగిరి ప్రసన్న, కోమరగిరి ప్రసాద్, కుడుముల రామచంద్రయ్య, కొట్లపటి వెంకట సుబ్బయ్య, పొట్లూరి లక్ష్మీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఈపూరు ఆలయ భూముల్లో ఆక్రమణలు తొలగించండి

## ఎమ్మెల్యే సోమిరెడ్డికి రెండు గ్రామాల భక్తులు వినతి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ దేవదాయ ధర్మాదాయ శాఖ ఈపూరు -1ఏ లో విరుపాక్షేశ్వర స్వామి, చెన్నకేశవ స్వామి ఆలయాల భూముల్లో ఆక్రమణలు ఉన్నాయని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకొని తొలగించాలని రెండు గ్రామాల భక్తులు ఆదివారం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని భక్తులు కలిశారు. సర్వేనెంబర్ 605లో ఉన్నటువంటి 14 ఎకరాలకు గాను రెండు ఎకరాల భూమి ఆక్రమించారని ఎమ్మెల్యేకు తెలియజేశారు. శాశ్వతమైన భవన నిర్మాణాలు, గడ్డివాములు, పశువుల పాకలు, చిల్లర అంగళ్లు, మాంసాహార దుకాణాలు ఏర్పాటు చేసుకుని ఉన్నారని తెలిపారు. పరిశ్రమ ప్రాంతంలో ఎకరా భూమి విలువ కోటి రూపాయలు ఉండగా విలువైన భూమి అన్యాక్రాంతం అయినట్లు ఎమ్మెల్యేకి చెప్పారు. ఆలయ అధికారులు, వంశపార పర్య ధర్మకర్తలకు అన్ని తెలిసి కూడా చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహించినట్లు ఎమ్మెల్యేకు తెలిపారు. సుమారు 26 మంది ఆక్రమించుకుని ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే భక్తులకు చెప్పడం జరిగింది.

# 'మన్ కీ బాత్'లో ప్రధాని నరేంద్ర మోడీ

## తెలుగు సినీ దిగ్గజం అక్కినేని నాగేశ్వరరావు పేరు ప్రస్తావన



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ సోమశేఖరపురంలోని బీజేపీ కార్యకర్త ఇంట్లో 117వ ఎపిసోడ్ 'మన్ కి బాత్' కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ ఆదివారం మన్ కీ బాత్‌లో ప్రసంగించిన విషయాలను మీడియాకి తెలిపారు. భారతీయ చలన చిత్ర రంగానికి అక్కినేని నాగేశ్వరరావు చేసిన సేవలను గుర్తుచేసి ఆయనకు మోడీ ఘనంగా నివాళి అర్పించారన్నారు. 2015 నుంచి 2023 మధ్య దేశంలో మలేరియా కేసులు 80శాతం తగ్గాయని మోడి వెల్లడించారు. ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా క్యాన్సర్ రోగులలో 90శాతం పైగా ప్రజలు ప్రయోజనం పొందారని మోడి తెలిపారన్నారు. భారత రాజ్యాంగం 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలందరూ Constitution75.com వెబ్‌సైట్‌ను సందర్శించి రాజ్యాంగంపై అవగాహన పెంపొందించుకోవాలని మోడి సూచించారన్నారు. 2025లో జరిగే మహా కుంభమేళాకు ఏఐ చాట్‌బాట్లు, డిజిటల్ నావిగేషన్ వంటి సాంకేతికతను ఉపయోగించుకుని భక్తులకు మరింత సౌలభ్యం కల్పించనున్నట్లు వివరించారన్నారు. ప్రపంచ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్‌ను తొలిసారిగా భారతదేశంలో నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఇది భారత మీడియా రంగాన్ని ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందేందుకు దోహదపడుతుందని మోడి తెలిపారన్నారు. ఒకప్పుడు మావోయిస్టుల ప్రభావం ఎక్కువగా ఉన్న బస్తర్ ప్రాంతంలో ఒలింపిక్స్ నిర్వహించడం దేశం యొక్క సామాజిక-ఆర్థిక పురోగతికి ప్రతీక అని వివరించారు. ఈజిప్ట్‌లో 23,000 మంది విద్యార్థులు భారతీయ సంప్రదాయాలను ప్రతిబింబించే చిత్రాల పోటీలో పాల్గొన్నందుకు మోడీ హర్షం వ్యక్తం చేశారు. భారత రాయబార కార్యాలయం ఆధ్వర్యంలో పరాగ్వేలో ఉచిత ఆయుర్వేద సేవలు అందించబడుతున్నాయని, ఇది స్థానిక ప్రజలకు ఉపయోగకరంగా మారిందని వెల్లడించారు. ప్రజల సహకారానికి కృతజ్ఞతలు తెలుపుతూ.. భారత సంపదను కాపాడుతూ ఆధునికతను ఆలింగనం చేసుకోవడం ద్వారా భారతదేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని మోడి పిలుపునిచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి రాష్ట్ర మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు గంట విజయశ్రీ జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు చిలకల ప్రవీణారెడ్డి మండల ఉపాధ్యక్షులు అవినాష్ మండల ప్రధాన కార్యదర్శి ముసునూరు సుబ్బారావు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# యాదవ ఎంప్లాయిస్ సొసైటీ నూతన జిల్లా కార్యవర్గం ఎంపిక



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** యాదవ ఉద్యోగులందరినీ ఒక తాటిపై నడిపించేందుకు యాదవ ఎంప్లాయిస్ సొసైటీ నూతన జిల్లా కార్యవర్గం ఏర్పాటయింది. ఆదివారం నెల్లూరు నగరంలోని కొత్తూరులోని యాదవ ఎంప్లాయిస్ సొసైటీ కార్యాలయంలో ఈ మేరకు జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా డబ్బుకొట్టు వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులుగా జడ ప్రేమ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా దాసరి యుగంధర్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా గాలం చంచల బాబు, శేషాద్రి, జంగిటి జనార్దన్, జిల్లా ఉపాధ్యక్షులుగా ఎం.ప్రభాకర్, పి.ప్రసాద్, సిహెచ్ నరేష్, జిల్లా కార్యదర్శులుగా ఎం.గోపాల్, బి.మధుసూదన్ రావు, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా ఏ.రమేష్, జి.కామాక్షయ్య తదితరులతో 25 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ రెండు సంవత్సరాల పాటు కార్యకలాపాలు కొనసాగిస్తుందని యాదవ ఎంప్లాయిస్ సొసైటీ ఫౌండర్ జీ.శ్రీనివాసులు తెలిపారు వచ్చే విద్యా సంవత్సరం నుంచి జిల్లాలోని యాదవ పేద విద్యార్థులకు ఎస్ భవనంలో ఉచిత వసతి సౌకర్యం కల్పించాలని తీర్మానించారు.

# యువకుడు ఆత్మహత్య



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నెల్లూరుపాలెంలో ఆదివారం ఒక యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పాడు మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి.. బుచ్చిరెడ్డిపాలెం ముంగలపూడి గ్రామానికి చెందిన ప్రశాంత్ కుమార్(29) గత సంవత్సర కాలం నుండి ఆత్మకూరు టౌన్ నెల్లూరు పాలెం ముస్లిం కాలనీ నందు తన మొదటి భార్యకు దూరంగా ఉంటూ రెండో భార్య అయిన వెంగ మ్మతో నివాసం ఉంటూ ఆటో తోలుతూ జీవిస్తూ ఉన్నాడు. మృతుడు తన ఇంట్లో ఫోన్ మాట్లాడుకుంటుండగా తన భార్య వెంగమ్మ ఎవరితో ఫోన్ మాట్లాడుతున్నావ్ అని అతనిని అడిగినందుకు మనస్థాపం చెంది ఇంట్లోకి వెళ్లి చున్నితో ఉరి వేసుకోగా, అది గమనించి చుట్టుపక్కల వారు ఆత్మ కూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే యువకుడు మరణించి నట్లు డాక్టర్ నిర్ధారించదమైనది. పై సంఘటన మేరకు మృతుడి తండ్రి పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయడంలో కుటుంబ కలహాలతో లేక అనారోగ్య కారణాల వలన తన కుమారుడు తనకు తానుగా ఉరి వేసు కొని మరణించినట్లు ఫిర్యాదు ఇవ్వడమైనది. పై సంఘటన మేరకు ఆత్మకూరు పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని జయభారత్ హాస్పిటల్ సమావేశ మందిరంలో ఆదివారం నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. చక్కటి క్యాలెండర్ను రూపొందించారని ఈ సందర్భంగా ఎన్ టీఎఫ్ నేతలను పలువురు అభినందించారు. జిల్లా అధ్యక్షులు పులి చెంచయ్యతో పాటు పలువురు గిరిజన సంఘ నేతలు పాల్గొన్నారు.



### రైతులను మోసం చేసేందుకే..

# కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్

## మాజీ మంత్రి కాకాణి ధ్వజం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం రైతులను మోసం చేసేందుకే డైవర్శన్ పాలిట్రిక్స్ చేస్తూ రైతాంగా సమస్యలను పట్టించుకోవడం లేదని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ధ్వజ మెత్తారు. ఆదివారం జిల్లా వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆరోపించారు. రైతులకు అండగా ఉండే సంస్కరణలను ప్రభుత్వం అమలు చెయ్యడం లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాల వల్ల నాగేంద్ర, వాణి అనే రైతు దంపతులు ఆత్మహత్య చేసుకోవడం మనసు కలిచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. అనధికరకంగా 150 మంది రైతులు ఇప్పటి వరకు ఆత్మహత్యలు చేసుకున్నారని వివరించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతులు ఆత్మహత్యలు ఎక్కువగా జరుగుతాయని తెలిపారు. వ్యవసాయ రంగన్ని చంద్రబాబు నిర్లక్ష్యం చెయ్యడం వల్లే రాష్ట్రములో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. రైతులకు నష్టపరిహారం ఇవ్వాల్సి వస్తుందని ఆత్మహత్యల విషయంలో కూడా చంద్రబాబు అబద్దాలు చెబుతున్నాడని పేర్కొన్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను ఆదుకోవాలనే సంస్కారం కూడా చంద్రబాబుకి లేదని తెలిపారు. చంద్రబాబు ప్రభుత్వంలో చనిపోయిన రైతు కుటుంబాలకు జగన్ పరిహారం అందించారు. చంద్రబాబు ఒక కాపీ క్యాట్ లాంటివారని ఆరోపించారు. రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేశారని అన్నదాత సుఖీభవ పేరుతో 20వేలు ఇస్తానని ప్రకటించి వారిని కూడా మోసం చేశారని పేర్కొన్నారు. చంద్రబాబు హయాంలో ఆత్మహత్యలు చేసుకున్న 1594 కుటుంబాలకు జగన్మోహన్ రెడ్డి నష్టపరిహారం ఇచ్చారని 474 కౌలు రైతుల కుటుంబాలకు కూడా జగన్ నష్టపరిహారం అందించారని చెప్పారు. చెప్పి ఎగగొట్టడం చంద్రబాబుకి నైజం అయితే చెప్పిన దానికంటే మిన్నగా ఇవ్వడం జగన్‌కి అలవాటన్నారు. ఉచిత పంటల భీమాకి కూడా చంద్రబాబు మంగళం పాడారని రైతులు మీద భారం మోపారు. రైతుల ప్రీమియం నూటికి నూరు శాతం భరించిన ప్రభుత్వం వైసిపిదే అన్నారు. రైతుల విషయంలో జగన్ తీసుకున్న నిర్ణయాలు ఇతర రాష్టాలకు ఆదర్శంగా ఉందన్నారు. రైతులకు చంద్రబాబు హామీ ఇచ్చి ఎగగొట్టిన మొత్తం 12,563 కోట్ల రూపాయలని చెప్పారు. ఆర్‌బీకేలకు కూడా చంద్రబాబు నిర్వీర్యం చేశారని, ఆందోళన చేస్తున్న రైతులను గుర్రాలతో తొక్కించిన చరిత్ర బాబుదేన్నారు. వ్యవసాయం దండగ అన్న చంద్రబాబు అందుకే తగ్గట్టుగానే వ్యవసాయం రంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు. రాజధాని నిర్మాణం మీద ఉన్న శ్రద్ధ రైతుల ప్రాణాల మీద బాబుకి లేదని చెప్పారు.

# ప్రకాష్ రెడ్డి మంచి మనసు గల వ్యక్తి : ఎమ్మెల్సీ పర్వత రెడ్డి స్పష్టం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** చిత్తూరు జిల్లా కాణిపాకం పీఆర్‌టీయు జిల్లా అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి ఎంతో మంచి మనసు గల వ్యక్తిని అయన పదవీ విరమణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావడం ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం చిత్తూరు జిల్లాలో పీఆర్‌టీయు జిల్లా అధ్యక్షులు ప్రకాష్‌రెడ్డి పదవీ విరమణ మహోత్సవ కార్యక్రమంలో అయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయుడిగా, పీఆర్‌టీయు లీడర్‌గా ప్రకాష్‌రెడ్డి అందించిన సేవలను కొనియాడారు. ప్రకాష్‌రెడ్డి పదవీ విరమణ మహోత్సవ కార్యక్రమానికి హాజరు కావడం ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో ముఖ్యంగా చిత్తూరు జిల్లాలో ప్రకాష్‌రెడ్డి తనతో వెంట ఉండి ఎంతో సహాయ సహకారాలు అందించారని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనదే కాకుండా సంతృప్తికరమైనదని అలాంటి ఉపాధ్యాయ వృత్తిలో ప్రకాష్ రెడ్డి ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడం ఆనందకరమని తెలిపారు. టీచర్స్ ఎమ్మెల్సీగా తాను గత వైసీపీ ప్రభుత్వంలో, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ఉపాధ్యాయులు, విద్యారంగానికి సంబంధించి అనేక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చూపానని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తానని చెప్పారు.

## మల్లికార్జున స్వామిని దర్శించుకున్న డీఆర్‌ఓ



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానాన్ని నెల్లూరు జిల్లా రెవెన్యూ అధికారి కే.ఉదయ్ భాస్కర్ రెడ్డి దంపతులు ఆదివారం శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీ ఆర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి అతిధులకు స్వాగత ఏర్పాట్లు చేయించి శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారికి శ్రీ మల్లికార్జున స్వామి వారికి శ్రీ వల్లి దేవసేన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి శ్రీ కామాక్షితాయి అమ్మవారి దర్శనం కల్పించారు. ఆలయ అర్చకులు అతిధులను శేష వస్త్రములతో సత్కరించి వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ఈవెంట్స్ ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ కృష్ణకాంత్



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** రేపటి నుండి ప్రారంభం కానున్న ఏపీఎస్ ఎల్‌ఆర్‌బీ పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్మెంట్‌లో భాగంగా ఈవెంట్స్‌కు 256 మంది అధికారులు, సిబ్బందితో పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు చేయడం జరిగింది. ఎస్పీ జి.కృష్ణ కాంత్ ఏర్పాట్లను పరిశీలించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది నుండి వివరాలు సేకరించారు. కార్యక్రమంలో డీఎస్పీలు, సీఐలు, డిపిఓ అధికారులు పాల్గొన్నారు.

## భగవద్గీత కంఠస్థ పోటీలు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** భగవద్గీత కంఠస్థ పోటీల నిర్వాహకులు మిద్దె శ్రీనివాసరావు, భయ్యా శ్రీనివాసులు ఆధ్వర్యంలో వేదయపాలెంలోని అజంతా హై స్కూల్ నందు కంఠస్థ పోటీలు ఆదివారం జరిగాయి. ఈ కార్యక్రమంలో గీత వైభవ ట్రస్ట్ చైర్మన్ నజీర్ బాష, అజంతా హై స్కూల్ నుండి లలిత, నాగేశ్వరి, ఉషారాణి వీరయ్య, సుబ్బమ్మ, నగరంలోని పలువురు భగవద్గీత పాఠకులు పాల్గొన్నారు.

# గగ్గోలు పెడుతున్న వాహనదారులు

**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలంలోని కైవల్య బ్రిడ్జి నుండి దేగపూడి వరకు ఆర్ అండ్ బి రోడ్డు అధ్వానంగా తయారైన పరిస్థితి ఏర్పడింది. (ఒక విధంగా చెప్పాలంటే ఐసీయులో పేషెంట్‌కి ఎంత ఎమర్జెన్సీ ఉందో) సైదాపురం కైవల్య బ్రిడ్జి నుండి దేగపూడి రోడ్డు వరకు అంతే ఎమర్జెన్సీ ఉంది. మండల పరిధిలో మైనింగ్ ఎక్కువగా ఉండటం వలన ట్రాన్స్‌ఫోర్ట్ అధికంగా తరచూ జరుగుతూ ఉంటుంది అయితే వెహికల్స్‌కి వేయవలసిన టన్ ఏజ్ కంటే ఓవర్ టన్ ఏజ్ అనేది వేయడం వలన రోడ్లు దెబ్బతింటున్నాయి. దీనివలన రోడ్లు చిన్నాభిన్నమై వర్షాకాలంలో వాహనా



### చోద్యం చూస్తున్న అధికారులు

లకు రాకపోకలు బాగా ఇబ్బందికరంగా అవుతున్నాయి. తారు రోడ్డు అనేది పోనిచ్చి బురద రోడ్డు మట్టి రోడ్డు అనే పరిస్థితికి వచ్చాయని వీటి పట్ల ఎవరు స్పందించట్లేదని ప్రజలు, వాహనదారులు తమ ఆవేదన వ్యక్తపరుస్తూ కనీసం కార్లు బైక్‌లో ఆటోలు పోయే పరిస్థితిలు లేవని ఒకవేళ ధైర్యం చేసి పోతే వెహికల్స్ డామేజ్ అవుతున్నాయని కనీసం పడిన గుంతలకు మట్టైనా వేయక పోతార అనుకుంటే అటువంటి పరిస్థితులు కూడా కనబడట్లేదని ఇదంతా ఈ రూట్లో జరుగుతున్నప్పటికీ అధికారులు తరచూ తిరుగుతూ చూస్తూ పోవడం అనేది గమ్మార్థమని తెలిపారు.

### ఆర్ అండ్ బి అధికారులు పాత్ర

సైదాపురం మండలంలోని బస్టాండ్ సెంటర్ వద్ద ఇదివరకు వాహనాలు నడిబస్టాండ్లో ఇరుక్కుపోయి ఎటు పోలేని పరిస్థితి ఏర్పడినటువంటి సమయాలలో ఆర్ అండ్ బి అధికారులు కైవల్య బ్రిడ్జి నుండి రాపూర్ పొదలకూరు క్రాస్ రోడ్డు వరకు రెండు కోట్ల రూపాయలతో మూడు నెలల క్రితం రోడ్డు వేయడం జరిగింది. ఈ యొక్క రోడ్లో నాణ్యత లేకపోవడం వలన మూడు నెలలకే రోడ్డు కైవల్య బ్రిడ్జి నుండి రాపూర్ క్రాస్ రోడ్డు వరకు రోడ్డు గుంతలు పడడం గమనించిన స్థానికులు కనీసం రెండు సంవత్సరాలు అయినా ఇప్పుడేసేటు వంటి రోడ్లు రెండు మూడు నెలలకే గుంతలుగా ఏర్పడుతున్నాయని నాణ్యత లేని రోడ్లు వేస్తే ఇలాగే ఉంటాయని కాంట్రాక్టర్స్ ఏ విధంగా వేస్తున్నారో అధికారులు దానికి ఎంత మద్దతిస్తున్నారో తెలుస్తుందని ఇది దేనికి సంకేతం అని ప్రజలు విస్మరించుకుంటున్నారు.

